
నగరంలోని 18వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న మంత్రి గంగుల సతీమణి రజిత, నాయకులు


44వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ మెండి శ్రీలత-చంద్రశేఖర్


ఆసీఫ్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న ఎంపీపీ శ్రీలత-మహేశ్

# బీఆర్‌ఎస్‌నే గెలిపించండి

- మేయర్ యాదగిరి సునీల్‌రావు
- కరీంనగర్ నియోజకవర్గ వ్యాప్తంగా మంత్రి గంగుల కమలాకర్‌కు మద్దతుగా బీఆర్‌ఎస్ శ్రేణుల ప్రచారం



నగరంలో మాట్లాడుతున్న మేయర్ యాదగిరి సునీల్‌రావు

కార్పొరేషన్, నవంబర్ 22: నగరంలో జరుగుతున్న అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని మేయర్ యాదగిరి సునీల్‌రావు పేర్కొన్నారు. స్థానిక 13, 34వ డివిజన్లలో బుధవారం ఆయన ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, భావి తరాల బిడ్డలకు బంగారు భవిష్యత్ లభించాలంటే మరోసారి కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాలన్నారు. నగర అభివృద్ధే ధ్యేయంగా పని చేసి నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మంత్రి గంగుల కమలాకర్‌ను మరోసారి ఆశీర్వదించాలన్నారు. గత 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం ఎలా ఉండేదో, ప్రత్యేక రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో ఎలా అభివృద్ధి చెందిందో ఓటర్లకు వివరించారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే వితంతు, వృద్ధాప్య, ఒంటరి మహిళలకు పింఛన్ రూ. 5 వేల పింఛన్, దివ్యాంగులకు రూ. 6 వేలు ఇస్తుందన్నారు. మహిళలకు సౌభాగ్యలక్ష్మి పేరిట ప్రతి నెల రూ.3000 అందిస్తుందని, రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇస్తుందన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్పొరేషన్, నవంబర్ 22: కరీంనగర్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్‌ను గెలిపించాలని పార్టీ శ్రేణులు జోరుగా ప్రచారం సాగిస్తున్నారు. కాగా, స్థానిక 18వ డివిజన్‌లో బుధవారం మంత్రి గంగుల కమలాకర్ సతీమణి రజిత కార్పొరేటర్ సుధగోని మాధవీకృష్ణాగౌడ్‌తో కలిసి ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అలాగే 33, 44, 35, 19, 50, 36, 15, 24వ డివిజన్లలో నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు మాట్లాడుతూ, మంత్రి గంగుల కమలాకర్ వేల కోట్ల నిధులు తీసుకువచ్చి నగర రూపురేఖలు పూర్తిగా మార్చేశారని తెలిపారు. నగరంలోని ప్రధాన రహదారులతో పాటు డివిజన్లలోని అంతర్గత రోడ్లను కూడా ఎంతో అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. ప్రతి డివిజన్‌లో మట్టి రోడ్లు కనిపించకుండా సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారని తెలిపారు. నగరానికి ఐటీ టవర్ తీసుకురావడంతో పాటు ప్రభుత్వ మెడికల్ కళాశాల కూడా తీసుకువచ్చారన్నారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే గంగుల కమలాకర్‌ను గెలిపించాలని కోరారు. మరోసారి గెలిపిస్తే నగరం రాష్ట్రంలో రెండో గొప్ప నగరంగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు చాడగొండ బుచ్చిరెడ్డి, మెండి శ్రీలత-చంద్రశేఖర్, సుధగోని మాధవీకృష్ణాగౌడ్, ఎదుర్ల రాజశేఖర్, బీఆర్‌ఎస్ నాయకులు ప్రశాంత్, అజయ్, ఆనంద్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

***కొత్తపల్లి మండలంలో..***

కొత్తపల్లి, నవంబర్ 22 : కరీంనగర్ అభివృద్ధి ప్రదాత మంత్రి గంగుల కమలాకర్‌ను 4వ సారి భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ఎంపీపీ పిల్లి శ్రీలత-మహేశ్ ఓటర్లకు పిలుపునిచ్చారు. మండలంలోని ఆసీఫ్‌నగర్


నగరంలోని 35వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ బుచ్చిరెడ్డి

గ్రామంలో ఆమె ఇంటింటా ప్రచారం చేశారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే ప్రజలకు అమలు చేయనున్న హామీలను వివరించారు. ఈ సందర్భంగా ఆసీఫ్‌నగర్ గ్రామస్తులు మంత్రి గంగుల కమలాకర్‌కే ఓట్లు వేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. అలాగే, ఎలగందుల, మల్కాపూర్, లక్ష్మీపూర్, చింతకుంట, బద్దిపల్లి గ్రామాల్లో ప్రజాప్రతినిధులు ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు.

***కరీంనగర్ రూరల్ మండలంలో..***

కరీంనగర్ రూరల్, నవంబర్ 22: మండలంలోని తీగలగుట్టపల్లి, ఎలబోతారం, చామనపల్లి, దుబ్బపల్లి, నగునూర్, జూబ్లీనగర్, చెర్లభూత్కూర్, చేగుర్తి గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. తీగలగుట్టపల్లిలో కొమ్ము భూమయ్య, చామనపల్లిలో తాళ్లపల్లి ఎల్లాగౌడ్, సాయి కృష్ణ, దుబ్బపల్లిలో పబ్బతి రంగారెడ్డి, లింగంపల్లి రాజు, ఎలబోతారంలో నాయకులు చల్ల లింగారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, గౌతం రెడ్డి, సంజీవరెడ్డి, బుచ్చల కొమురయ్య, లక్మారెడ్డి, బీఆర్‌ఎస్ యూత్ నాయకుడు శ్రీనివాస్, దుర్శేడ్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీరామోజు తిరుపతి, నాయకులు సుంకిశాల సంపత్‌రావు, తోట తిరుపతి, చామనపల్లిలో ఎంపీపీ తిప్పర్తి లక్షయ్య, బోగొండ ఐలయ్య, చెర్లభూత్కూర్‌లో బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కూర శ్యాంసుందర్‌రెడ్డి, ఎంపీటీసీ బుర్ర తిరుపతి గౌడ్, ఆకుల కిరణ్, అజయ్, పుదరి మహేశ్, గాజుల హరికృష్ణ, పొలగాని గట్టయ్య, కరుణాకర్, విష్ణు, శ్రీనివాస్, సాయికృష్ణ, పుట్ట రాజు, మహేశ్, బోగ రాజ్‌కుమార్, రాజు, నేరెళ్ల మహేశ్, చేగుర్తిలో అరుణ, రాజయ్య, గాండ్ల కొమురయ్య, అంజయ్య, సంపత్, జూబ్లీనగర్‌లో రుద్ర రాము, మునీరెడ్డి, వెంకటేశ్వర్లు, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.


తెలంగాణచౌక్, నవంబర్ 22: నగరంలోని జ్యోతినగర్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్‌కు మద్దతుగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ప్రచారం నిర్వహించారు. బీసీ బిడ్డ గంగుల కమలాకర్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

***గంగుల గెలుపు కోసం ఎంఐఎం ప్రచారం***

కలెక్టరేట్, నవంబర్ 22: ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ సూచనల మేరకు నగరంలోని 35వ డివిజన్‌లో పార్టీ కార్పొరేటర్లు, కార్యకర్తలు బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు.


చింతకుంటలోని గాంధీనగర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ మహిళా నాయకురాలు దివ్య, తదితరులు


కరీంనగర్‌రూరల్: చామనపల్లి లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


కరీంనగర్‌రూరల్: దుబ్బ పల్లిలో..


గంగుల కమలాకర్ కు మద్దతు గా ప్రచారం చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్

## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

కమాన్‌చౌరస్తా, నవంబర్ 22: జిల్లా కేంద్రంలోని వాసవీ వనిత క్లబ్ ఆధ్వర్యంలో నగరంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మహిళలంతా కార్తీక మాస వన భోజనాలకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఉసిరి చెట్ల వద్ద దీపారాధన చేసి, పారాయణం గావించారు. అనంతరం వనంలో భోజనాలు చేశారు. ఇక్కడ వాసవి క్లబ్ వనితా అధ్యక్షురాలు డాక్టర్ ఎలగందుల సౌమ్య, సభ్యులు కృప, అరుణ, కృష్ణకుమారి, తార, రాశి, స్వాతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.


దీపాలు వెలిగిస్తున్న మహిళలు

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

కరీంనగర్ రూరల్, నవంబర్ 22: ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. నగునూర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలను బుధవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ సంస్థ ఆధ్వర్యంలో ఓటు హక్కుపై స్వీప్ సౌజన్యంతో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీహరి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, ఓటు హక్కు వినియోగించుకోవడం మన అందరి బాధ్యత అని సూచించారు. కళాశాలలో విద్యార్థుల వసతి గృహం, మెస్‌ను సందర్శించి సంతృప్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బోనగిరి శ్రీనివాస్, ఎన్నికల స్వీప్ నోడల్ ఆఫీసర్ ఎన్ రామాచారి, అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్, మెప్మా పీడీ బెజ్జారపు రవీందర్, ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ ఆఫ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా శ్రీధర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీహరి, వైస్ ప్రిన్సిపాల్ జీ సమత, ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ లావణ్య లైబ్రెరియన్ మోహన్‌రావు అధ్యాపకులు పాల్గొన్నారు.


అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి, ప్రిన్సిపాల్ తదితరులు